క్లుప్తంగా

వైభవంగా అయ్యప్పస్వామి గ్రామోత్సవం



కోట: పట్టణంలో శుక్రవారం అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మాలధారణ చేపట్టిన భక్తులు విశేష పూజలు చేశారు. అయ్యప్పస్వామిని ప్రత్యేకంగా అలంకరించిన రథంపై కొలువుదీర్చి ఊరేగించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో పక్కాగా సవరణలు



రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో చంద్రముని

ఓజిలి: ఓటరు జాబితాలో సవరణలను పక్కాగా చేపట్టాలని ఆర్డీవో చంద్రముని తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం అధికారులు, బీఎల్‌వోలతో సమావేశమయ్యారు. ఆర్డీవో మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం క్రిష్ణపట్నం పోర్టు నుంచి బెంగళూరు వెళ్లే సాగరమాల రోడ్డుకు భూములిచ్చిన కురుగొండ, మానమాల గ్రామాల రైతులతో మాట్లాడి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తహసీల్దార్ శివరామసుబ్బయ్య, డీటీ సాయిప్రియాంక, ఏఎస్‌వో శ్రీనివాసులు, వీఆర్వో మస్తానయ్య పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి సహకరించండి

చిల్లకూరు : గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఎంపీడీవో వెంకటసూర్యసాయిని ప్రజాప్రతినిధులు కోరారు. ఎంపీడీవో శుక్రవారం తూర్పుకనుపూరు, బల్లవోలు, చింతవరం సచివాలయాలను తనిఖీ చేశారు. తూర్పు కనుపూరు సచివాలయంలో సిబ్బందితో సమావేశమయ్యారు. మహిళా పోలీసులు తమ పరిధిలో ఉన్న మహిళలకు దిశ యాప్‌పై అవగాహన కల్పించాలన్నారు. తమ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని చింతవరం ఎంపీటీసీ పాలూరు మాధవి, సర్పంచ్ జోగి సుగణమ్మ కోరారు. మండల పరిషత్ ఏవో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్, నావూరయ్య తదితరులు పాల్గొన్నారు.

10 సవర్ల బంగారు నగల చోరీ

నాయుడుపేట టౌన్ : పట్టణంలోని తుమ్మూరు రాజీవ్ గాంధీ కాలనీలో దుండగులు చోరీకి పాల్పడ్డారు. పోలీసుల కథనం మేరకు.. కాలనీకి చెందిన ఎస్.స్వాతి ఈ నెల 22న ఇంటికి తాళం వేసి తిరుపతి వెళ్లింది. ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయని ఆమెకు పక్క ఇంటి వాళ్లు ఫోన్‌లో సమాచారం ఇచ్చారు. దీంతో ఆమె 22వ తేదీ సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చింది. బీరువాలో చూడగా 10 సవర్లకు పైగా బంగారు నగలు కనిపించలేదు. ఆమె వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇంటి సమీపంలో ఉన్న ఎస్.విజయ అనే మహిళ చోరీకి పాల్పడి ఉంటుందని అనుమానం వ్యక్తం చేసింది. ఆ మహిళ ఇంటి లోపలికి వెళుతున్నట్టు సమీపంలోని సీసీ పుటేజీలో నమోదైనట్టు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. సీఐ నరసింహారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఓటరుగా నమోదు చేసుకోండి

గూడూరు రూరల్ : 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎన్నికల డీటీ అజ్మతుల్లాఖాన్ తెలిపారు. గూడూరు సమీపంలోని ఆదిశంకర ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఆయుధమన్నారు. ఓటు ద్వారానే తమకు నచ్చిన నాయకుడిని ఎన్నుకోవచ్చన్నారు. అనంతరం ఫారం -6, 7, 8, 8ఏ పూర్తి చేయడంపై వివరించారు. డీటీ శిరీష, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

చినుకు పడితే చిత్తడే



సైదాపురం: మండలంలో మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు సైదాపురం-పొదలకూరు రోడ్డు బురదమయంగా మారింది. వర్షానికి గుంతల్లో నీరు నిలవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సైదాపురం నుంచి ఊటుకూరు వరకు ఉన్న ఆర్ అండ్ బీ రోడ్డు గుంతలమయంగా మారడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి గుంతలను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.





గూడూరు రూరల్ : బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ యామిని



దొరవారిసత్రం : బోర్డును ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు



సైదాపురం: వలంటీర్లకు కిట్లు అందజేస్తున్న నాయకులు



పెళ్లకూరు: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శేఖర్‌రెడ్డి



చిల్లకూరు : లింగవరంలో బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ

జగనన్న పాలన దేశానికే ఆదర్శం

రాపూరు: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన దేశంలోని ఇతరరాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం ఆకలివలసలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం ఎదుట సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సచివాలయం, వలంటీర్ల వ్యవస్థలతో ప్రభుత్వ సేవలు ఇంటి వద్దకే చేర్చిన ఘనత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు.అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని తెలిపారు. ఆయనను మరోసారి సీఎంను చేసుకుందామని పిలుపునిచ్చారు. జేసీఎస్ కన్వీనర్ దందోలు నారాయణరెడ్డి, వ్యవసాయ సలహామండలి అధ్యక్షుడు నెల్లూరు రవీంద్రారెడ్డి, వైస్‌ఎంపీపీ పెంచలరెడ్డి, రమేష్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, వెంకటనరసారెడ్డి, ఖాదర్ మస్తాన్, ఇబ్రహీం, కలపాటి మధుసూదన్ రెడ్డి, లీలామోహన్ రెడ్డి, ఎంపీడీవో అప్పాజి పాల్గొన్నారు.

సంక్షేమంలో దేశంలోనే ఆదర్శం

గూడూరు రూరల్ : సంక్షేమంలో రాష్ట్రం దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని జెడ్పీటీసీ ఊటుకూరు యామిని తెలిపారు. నెర్నూరు సచివాలయంలో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ చిన్నయ్య, మాజీ ఎంపీటీసీ పెంచలరావు, ఈవోపీఆర్డీ జితేంద్రకుమార్ పాల్గొన్నారు.

సంక్షేమం కావాలంటే జగనే కావాలి

దొరవారిసత్రం : పూలతోట గ్రామ సచివాలయం పరిధిలో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం పరిధిలో నాలుగేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు లబ్ధిని తెలిపే బోర్డును ఆవిష్కరించారు. ఎంపీడీవో రఘురామయ్య, పంచాయతీ కార్యదర్శి మధు, బాబునాయుడు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమం

సైదాపురం: ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని సొసైటీ అధ్యక్షుడు గోగినేని శివకుమార్ తెలిపారు. మండలంలోని అనంతమడుగు సచివాలయం పరిధిలో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ కుమారి ఎంపీడీవో పురుషోత్తంశివకుమార్, ఎంపీటీసీ వెంకటరమణయ్య, మన్నారపు సుధాకర్‌యాదవ్, తొలుసూరి పెంచలయ్య, రామయ్య, ఉప సర్పంచ్ చలపతి పాల్గొన్నారు.

జగన్‌తోనే సమర్థవంతమైన పాలన

పెళ్లకూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సమర్థవంతమైన పాలన అందిస్తున్నారని ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి తెలిపారు. పునబాక గ్రామంలో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ ప్రిస్కిల్లా, ఎంపీడీవో సురేష్‌బాబు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వెంకటరత్నం, జేసీఎస్ కన్వీనర్ రఘునాయుడు, సర్పంచ్ చిత్ర, ఎంపీటీసీ కుమారస్వామి, నాయకులు కృష్ణయ్య, లింగమనాయుడు, లోకేష్, మురళి పాల్గొన్నారు.



రాపూరు: ఆకలివలసలో పార్టీ జెండాను ఎగురవేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

సంక్షేమ ప్రదాత సీఎం జగన్

కోట: పేదల సంక్షేమానికి కృషి చేస్తూ సంక్షేమ ప్రదాతగా సీఎం జగన్ పేరు తెచ్చుకున్నారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కొక్కుపాడులో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సంపత్‌కుమార్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మొబీన్, మధుసూదన్‌రెడ్డి, నేదురుమల్లి హరిశ్చంద్రారెడ్డి, వంశీరెడ్డి, పంచాయతీ కార్యదర్శి అనితమ్మ పాల్గొన్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

చిల్లకూరు : సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంను చేసుకుందామని జెడ్పీటీసీ మన్నెం శీనయ్య, రౌతు రామక్రిష్ణ పిలుపునిచ్చారు. లింగవరంలో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ నాశిన సుబ్రమణ్యం, ఎంపీటీసీ దారా కోటేశ్వరరావు, జేసీఎస్ కన్వీనర్ వెదనపర్తి మనోజ్‌రెడ్డి, ఈవోపీఆర్‌డీ మాణిక్యం, పంచాయతీ కార్యదర్శి మాధవి పాల్గొన్నారు.

జగనన్న వల్లే అభివృద్ధి

సూళ్లూరుపేట రూరల్ : రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే సీఎంగా మళ్లీ జగనన్నే రావాలని ఎంపీపీ అల్లూరు అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. కోటపోలూరు -2 సచివాలయం పరిధిలో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఏబీ చైర్మన్ మందా దేవేంద్రరెడ్డి, ఎంపీటీసీ సుకుమార్, సర్పంచ్ వి.ప్రియదర్శిని ఎంపీడీవో మురళి, బద్దెపూడి మోహన్‌రెడ్డి, అల్లూరు రమేష్‌రెడ్డి, వడెం సుధాకర్, కార్యదర్శి సుమతి పాల్గొన్నారు.

హామీలు అమలు చేశాం.. ఆదరించండి

కలువాయి: పాదయాత్రలో జగనన్న ఇచ్చిన హామీల్లో 99.5 శాతం అమలు చేశామని, మరోమారు జగనన్నను ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని కలువాయి జెడ్పీటీసీ బి.అనిల్‌కుమార్ రెడ్డి కోరారు. చీపినాపి సచివాలయం పరిధిలో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ ఆర్.లక్ష్మీదేవి, మండల కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మాదాసు యజ్ఞపవన్, సర్పంచ్ పాముూరు కేశవులు, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, నాయకులు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

భావితరాల భవిష్యత్‌కు భరోసా

చిట్టమూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి భావితరాల వారి భవిష్యత్‌కు భరోసా ఇస్తూ పాలన సాగిస్తున్నారని ఎంపీడీవో షాలెట్ తెలిపారు. మల్లాంలో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ చిప్పల వెంకటయ్య, ఈవోపీఆర్డీ మనోహర్ గౌడ్ పాల్గొన్నారు.

జగనన్నతోనే జన రంజక పాలన

బాలాయపల్లి (డక్కిలి): జగనన్నతోనే జన రంజక పాలన సాధ్యమని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెందోటి కార్తీక్‌రెడ్డి, జేసీఎస మండల ఇన్‌చార్జి బాబి చౌదరి తెలిపారు. మండలంలోని కయ్యూరు సచివాలయంలో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రవినాయుడు, వెంకటకృష్ణమనాయుడు, లోకునాయుడు, శేఖర్, వెంకటసుబ్బయ్య, అంకయ్య, సురేష్, వెంకటరమణారెడ్డి, రాంబాబునాయుడు, గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగనన్నకు తోడుగా నిలవాలి

నాయుడుపేట : ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న సీఎం జగన్‌కు ప్రజలు తోడుగా నిలిచి తిరిగి సీఎంగా చేసుకోవాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రమణ్యం కోరారు. కల్లిపేడు సచివాలయం వద్ద శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. రూరల్ జేసీఎస్ కన్వీనర్ ఓ.కిషోర్ యాదవ్, వైస్ ఎంపీపీ ఏ కృష్ణవేణి, నాయకులు హరినాథ్, ఎస్ పవన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్బీకే వద్ద ఎరువుల విక్రయాలు ప్రారంభించారు.

ప్రజలకు పథకాలు వివరించండి

దక్కిలి: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వారి మద్దతు తీసుకోవాలని జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పెట్లూరు జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీపీ గోను రాజశేఖర్ తెలిపారు. మండలంలోని వడ్ల మోపూరు సచివాలయంలో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. బండి కరుణాకర్‌రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, బండి రమేష్ రెడ్డి, మునిరామ్‌రెడ్డి, ఎం.సుజాత, బండి లక్ష్మీ, ఎం.వెంకటేశ్వర్లు, శంకరయ్య, శ్రీనివాసులురెడ్డి, మోపూరు వెల్లంపల్లి సర్పంచ్ ఎల్లంటి చిన్నమ్మ పాల్గొన్నారు.



కోట: సచివాలయం వద్ద పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు



వెంకటగిరి: వలంటీర్లకు కిట్లు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ భానుప్రియ

జగనన్నతోనే సుపరిపాలన

వెంకటగిరి రూరల్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సుపరిపాలన అందుతుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కాల్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. పాళెంకోట పంచాయతీలో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. జేసీఎస్ మండల కన్వీనర్ ఎం.వెంకటేశ్వర్లు, సర్పంచ్ వేణురెడ్డి, నాయకులు సదారెడ్డి, సుందరరాజు, రామచంద్రయ్య, గండు గంగయ్య, చిన్న సుబ్బయ్య, గుండబోయిన చెంచయ్య, మనుబోలు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ఆదర్శనీయం

వెంకటగిరి(సైదాపురం) : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శనీయంగా నిలుస్తున్నాయని మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ తెలిపారు. పట్టణంలోని 12వ వార్డు సచివాలయం పరిధిలో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. వైస్ చైర్మన్ ఎస్.బాలయ్య, విప్ పూజారి లక్ష్మీ, కౌన్సిలర్లు గోపాలకృష్ణ, శివయ్య, చంద్రశేఖర్, కందాటి కళ్యాణి, వహీద, ఎంఏ నారాయణ, నేతలు పులి ప్రసాద్‌రెడ్డి, రొంటాల చిన్నా, మురళీ, మల్లిరెడ్డి పాల్గొన్నారు.

జగన్‌తోనే పేదల బతుకుల్లో వెలుగులు

తడ: పేదల పక్షాన నిలిచి, వారి అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కే ఆర్ముగం తెలిపారు. కారూరులో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో ఆమోసుబాబు, ఎంపీపీ కే రఘురెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ ఆర్‌కే సుందర్‌రెడ్డి, నాయకులు మునుస్వామిరెడ్డి, పరమశివంరెడ్డి, కే మురుగన్, తిరుమలైరెడ్డి, ఏజే మురుగన్‌రెడ్డి, దేశింగ్, శివకుమార్ పాల్గొన్నారు.



సూళ్లూరుపేట రూరల్ : లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల కరపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ



కలువాయి: చీపినాపిలో బ్రోచర్లు పంపిణీ చేస్తున్న నాయకులు



బాలాయపల్లి : సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు



డక్కిలి: వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న నేతలు

ఓజిలిలో...

ఓజిలి: మండలంలోని కురుగొండలో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ఎంపీడీవో రజనీకాంత్ శుక్రవారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పాదర్తి హరనాథ్‌రెడ్డితో కలిసి బోర్డు, పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీలక్ష్మి, మాజీ సర్పంచ్ ఆరణి దిలీప్‌కుమార్‌రెడ్డి, నాయకులు గెడి వేణురెడ్డి, ఈవోపీఆర్డీ మోహన్, వైద్యాధికారిణి మంజుల, పంచాయతీ కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేట పట్టణంలో...

నాయుడుపేట టౌన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దేశ చరిత్రలో నిలిచిపోయేలా సంక్షేమం, అభివృద్ధి చేస్తున్నారని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరికీ తెలపాలని మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని బీఎంఆర్ నగర్, గరిడీ వీధి సచివాలయాల్లో శుక్రవారం సాయంత్రం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్, వెంకటకృష్ణారెడ్డి, అర్బన్ జేసీఎస్ చైర్మన్ సీహెచ్ కుమార్, నాయకులు పి.చంద్రారెడ్డి, తిరుమలరామ, మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ షేక్ షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.



వెంకటగిరి రూరల్ : వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేస్తున్న కాల్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి



తడ: కారూరులో లబ్ధిదారులకు బుక్‌లెట్లు అందజేస్తున్న నాయకులు



ఓజిలి: పార్టీ జెండాను ఎగురవేస్తున్న నాయకులు



నాయుడుపేట టౌన్ : మాట్లాడుతున్న చైర్ పర్సన్ దీపిక



నాయుడుపేట : సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

నేడు 7వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం

వెంకటగిరి రూరల్ : వెంకటగిరి పట్టణంలోని 7వ వార్డు ఎన్టీఆర్ కాలనీలో శనివారం వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని నేదురుమల్లి కార్యాలయ సిబ్బంది తెలిపారు.

డిసెంబర్ 9న జాతీయ లోక్ అదాలత్



పోలీసులు, న్యాయవాదులతో సమీక్షిస్తున్న జడ్జి షమ్మీపర్వీన్ సుల్తానా బేగం

గూడూరు రూరల్ : డిసెంబర్ 9న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్టు మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, ఏడవ అదనపు జిల్లా జడ్జి షమ్మీపర్వీన్ సుల్తానా బేగం తెలిపారు. ఆమె శుక్రవారం గూడూరు రెండవ పట్టణంలోని కోర్టు హాల్‌లో లోక్ అదాలత్‌పై డివిజన్‌లోని పోలీసు అధికారులు, న్యాయవాదులతో సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా కక్షిదారులకు అవగాహన కల్పించాలని పోలీసులకు సూచించారు. రాజీ మార్గమే రాజ మార్గమని, కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని వృథా చేసుకోకుండా కేసులను పరిష్కరించుకోవాలని కోరారు. సీనియర్ సివిల్ జడ్జి మురళీధర్, జేఎంఎఫ్‌సీ లోకనాథం, లక్ష్మీనారాయణ, పట్టణ సీఐ హజరత్‌బాబు, ఎస్‌ఐలు మనోజ్‌కుమార్, అంజిరెడ్డి పాల్గొన్నారు.

డిప్యుటేషన్.. విధులు బేఖాతర్!

పెళ్లకూరు : మండలంలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులు డిప్యుటేషన్ ఉత్తర్వులను బేఖాతర్ చేస్తూ మొక్కుబడిగా విధులు నిర్వర్తిస్తున్నారు. విద్యార్థులు తక్కువ సంఖ్యలో ఉన్నా ఎక్కువ మంది టీచర్లు తూతూమంత్రంగా పనిచేస్తున్నారు. వివరాలు.. చెంబడిపాళెం ప్రాథమికోన్నత పాఠశాలలో 12 మంది విద్యార్థులున్నారు. చెన్నప్పనాయుడుపేటలో 44 మంది, మోదుగులపాళెంలో 37 మంది, కానూరురాజుపాళెంలో 40 మంది పిల్లలు ఉన్నారు. ఉపాధ్యాయులు ముగ్గురు చొప్పున విధులు నిర్వహిస్తున్నారు. నిబంధన ప్రకారం 61 నుంచి 90 లోపు విద్యార్థులు ఉన్న బడిలో మాత్రమే ముగ్గురు టీచర్లు ఉండాలి. ఈ క్రమంలో ఉపాధ్యాయులు అవసరమైన చెంబేడు, శిరసనంబేడు పాఠశాలలకు కొందరిని డిప్యుటేషన్‌పై బదిలీ చేస్తూ ఆగస్టులో ఎంఈఓ సుబ్రమణ్యం ఆదేశాలు జారీ చేశారు. సదరు ఉత్తర్వులను కొంతమంది తీసుకోవడానికి తిరస్కరించగా, మరికొందరు పట్టించుకోలేదు. ఎంఈఓపై టీచర్ యూనియన్ నేతలతో ఒత్తిడి తీసుకువచ్చి ప్రస్తుతం పనిచేస్తున్న పాఠశాలలనే ఉపాధ్యాయులు పట్టుకుని వేలాడుతున్నారు. తక్కువ మంది విద్యార్థులుండడంతో పెద్దగా తరగతులకు హాజరుకావాల్సిన అవసరం లేక సెల్‌ఫోన్లతో కాలక్షేపం చేస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై డిప్యూటీ డీఈఓ శివప్రకాష్ రెడ్డి స్పందించారు. నిబంధనల మేరకే ఉపాధ్యాయులు విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. అవసరమైన పాఠశాలలకు డిప్యుటేషన్‌పై వెళ్లాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. దీనిపై పూర్తిస్థాయిలో పరిశీలించి ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.

తిరువణ్ణామలైకి ప్రత్యేక బస్సులు

వెంకటగిరి రూరల్ : కార్తీక పౌర్ణమి సందర్భంగా తిరువణ్ణామలైకి వెంకటగిరి నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నట్టు ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ శివాజీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25, 26వ తేదీల్లో వెంకటగిరి వయా తిరుపతిపై తిరువణ్ణామలైకి ప్రత్యేక బస్సు సర్వీసులు నడుస్తాయని పేర్కొన్నారు. బస్సు టికెట్స్ కోసం ఆన్‌లైన్ సౌకర్యం కల్పించామని తెలిపారు.

ఎన్‌బీకేఆర్‌లో క్యాంపస్ సెలెక్షన్స్

కోట: విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఐఎస్టీలో శుక్రవారం అసెంచెర్ బహుళజాతి సంస్థ క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించింది. కంపెనీ ప్రతినిధులు హర్షన్, అఖిల్ విద్యార్థులకు ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించారు. 454 మంది పరీక్షకు హాజరయ్యారు. కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కిషంధర్ పాల్గొన్నారు.

ఎన్‌సీసీ విద్యార్థుల ర్యాలీ



సూళ్లూరుపేట రూరల్ : సూళ్లూరుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కమ్యూనల్ హార్మొని క్యాంపైన్ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ విద్యార్థులు జెండా ఎగురవేశారు. ప్రిన్సిపాల్ శంకర్ శర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశ భక్తిని కలిగి ఉండాలని, జాతీయ సమైక్యత కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం కళాశాల నుంచి షార్ బస్టాండ్ వరకు చేశారు.

కలువాయిలో..

కలువాయి: ఫౌండేషన్ ఫర్ కమ్యూనల్ హార్మోనిలో భాగంగా శుక్రవారం ఎన్‌సీసీ విద్యార్థులు కలువాయి బీవీఎస్‌ఆర్ జెడ్పీ ఉన్నత పాఠశాల అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్ జి.పెంచలపుల్లయ్య ఆధ్వ ర్యంలో ర్యాలీ చేశారు. పెంచలపుల్లయ్య మాట్లాడుతూ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన, అనాథ పిల్లలకు కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలో నడిచే ఫౌండేషన్ ఫర్ కమ్యూనల్ హార్మోని సహకారం అందిస్తుందని తెలిపారు. దాతలు సహాయం అందించాలని సూచించారు.

వైఎస్సార్‌సీపీ వెంటే బీసీలు

నాయుడుపేట టౌన్ : బీసీల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వెంటే బీసీలు ఉంటారని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ కోర్నా వెంకటనారాయణ ముదిరాజ్ తెలిపారు. ఆయన శుక్రవారం ముదిరాజ్ సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు ఎప్పుడూ బీసీలను ఓటు బ్యాంక్‌గానే చూశారని ఆరోపించారు. జగనన్న దేశంలో ఎవరూ చేయని విధంగా బీసీ కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటుచేశారని వెల్లడించారు. ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వలిబోయిన రాజు ముదిరాజ్ మాట్లాడుతూ తమ సమస్యలపై సానుకూలంగా స్పందిస్తున్న సీఎం జగనన్నకు బాసటగా నిలవాలని కోరుతూ అన్ని నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. విజయవాడలో ముదిరాజ్‌ల మహాసభ నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. సమావేశంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శులు సాంబశివ రావు ముదిరాజ్, రమేష్ ముదిరాజ్, గుంటూరు, నెల్లూరు జిల్లాల అధ్యక్షులు శ్రీనివాసులు, లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నారాయణ ముదిరాజ్

108లో సుఖ ప్రసవం

గూడూరు రూరల్ : 108లో సుఖ ప్రసవం జరిగిన సంఘటన శుక్రవారం గూడూరు మండలంలో చోటుచేసుకుంది. ఓజిలి మండలం కుందాంలోని రాజుపాళెం గిరిజన కాలనికి చెందిన గర్భిణి సింధుకు పురిటి నొప్పులు వచ్చాయి. కుటుంబ సభ్యులు 108కి సమాచారం ఇచ్చారు. నాయుడుపేట 108 సిబ్బంది ఆమెను తీసుకుని గూడూరులోని మాతా శిశు సంరక్షణ కేంద్రానికి బయలుదేరారు. గూడూరు సమీపంలోకి రాగానే నొప్పులు ఎక్కువయ్యాయి. దీంతో ఈఎంటీ బల్లి కిరణ్‌కుమార్ ప్రసవం చేసేందుకు ప్రయత్నించారు. బిడ్డ మెడకు జరాయువు చుట్టుకోవడంతో కాన్పు కష్టతరమైంది. ఈఎంటీ బల్లి కిరణ్‌కుమార్ ఆన్‌లైన్‌లో డాక్టర్ మహేశ్వరిని సలహాలు అడుగుతూ కాన్పును చేశారు. తల్లి, బిడ్డ క్షేమంగా ఉండడంతో వారిని గూడూరులోని ఆసుపత్రికి చేర్చారు. సుఖ ప్రసవం చేయడంతో గర్భిణి సింధు కుటుంబ సభ్యులు, 108 జోనల్ మేనేజర్ రాకేష్, ఆపరేషనల్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాసులు 108 సిబ్బంది ఈఎంటీ బల్లి కిరణ్‌కుమార్, పైలెట్ సతీష్‌ను అభినందించారు.



కుటుంబ సభ్యులకు మగబిడ్డను అందజేస్తున్న ఈఎంటీ కిరణ్‌కుమార్

యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

వెంకటగిరి రూరల్ : బాలాయపల్లి మండల యూటీఎఫ్ నూతన కమిటీ ఎన్నుకున్నట్టు నాయకులు తెలిపారు. వెంకటగిరిలోని యూటీఎఫ్ కార్యాలయంలో శుక్రవారం సభ్యులు సమావేశమయ్యారు. మండల గౌరవ అధ్యక్షుడిగా పిఫిరోజ్‌ఖాన్, అధ్యక్షులుగా సరస్వతి శ్రీనివాసులు, అసోసియేషన్ అధ్యక్షులు-1గా ఎం.నరేంద్రనాథ్ చౌదరి, అసోసియేషన్ అధ్యక్షులు-2గా టి.ఉషారాణి, ప్రధాన కార్యదర్శిగా పి.కృష్ణమూర్తి, కోశాధికారిగా మన్నేటి చలపతి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్లు బి.రత్నశేఖర్, కామేశ్వరి, శ్రీహరి పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న యూటీఎఫ్ మండల కమిటీ సభ్యులు